# ప్రణాళిక శాఖ నిర్లక్ష్య వైఖరి

- అమ్మ ఆదర్శ పాఠశాలలు బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం..
- మూడు మాసాలుగా ఎదురుచూస్తున్న కమిటీలు..
- బిల్లులు చెల్లించకపోవడంపై ఆదర్శ కమిటీల ఆగ్రహం..
- కుల గణన ఎన్యూమరేటర్ల వేతనం చెల్లింపులోనూ నిర్లక్ష్యమే..
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎన్యూమరేటర్లు..



అమ్మ ఆదర్శ పాఠశాలల్లో కమిటీ చేపట్టిన పనులు

ఆంధ్రప్రభ ప్రతినిధి, మేడ్చల్ ఫిబ్రవరి 17 : మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆ కమిటీలు తీవ్ర అసంతృప్తిని, ఆక్రోశాన్ని వెలిబుచ్చుతున్నాయి. ఈ పనులు పూర్తి అయ్యి ఆరు మాసాలు, బిల్లులు సబ్మిట్ చేసి మూడు మాసాలు పూర్తయినా, చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవటం జిల్లా అధికారులు, ముఖ్యంగా ప్రణాళిక శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అమ్మ ఆదర్శ కమిటిలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి. జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలలు 286కి సంభందించిన పనులు విలువ రూ.2.13 కోట్లకు సంభందించిన బిల్లులను ఈ కమిటి సభ్యులు జిల్లా యంత్రాంగానికి సబ్మిట్ చేసినట్టు సమాచారం. ఇవి సబ్మిట్ చేసి, మూడు నెలలకు పైగా గడిచిపోయినా ఇప్పటికీ చెల్లించకపోవడం శోచనీయమని అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు విమర్శిస్తున్నాయి. ఈ పనులు నిర్వహించటానికి తాము వడ్డీలకు డబ్బులు తెచ్చి పూర్తి చేశామని, ఇప్పుడు ఆ వడ్డీ కాస్త తడిసి మోపెడు అవుతున్నదని, అయినా జిల్లా అధికారులు మాత్రం తమ బిల్లులకు చెల్లింపులు చేయటంలో తస్సారం చేస్తున్నారని వారు శాపనార్థాలు పెడుతున్నారు. జిల్లా అధికారుల తీరు ఈ విధంగా ఉంటే ఇక రాబోయే పనులు ఎలా చేస్తారని ప్రశ్నిస్తున్నారు.

**వివరాల్లోకి వెళితే :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసింది. స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులను అప్పగించింది. ఇందులో, పాఠశాలలో మంచినీటి సదుపాయం, విద్యుత్ సరఫరా పనులు, టాయిలెట్లు ఏర్పాటు, గదుల మరమత్తు చేయడం లాంటి పనులు ఉన్నాయి. జిల్లాలోని 286 పాఠశాలకు గాను ప్రభుత్వం రూ.12 కోట్లు మంజూరు చేసింది.

**రూ. 6 కోట్లను ముందే చెల్లించిన కలెక్టర్ గౌతం :**

ఈ పథకం కింద జిల్లాలో 286 పాఠశాలలను ఎంపిక చేశారు. వీటి కోసం ప్రభుత్వం రూ.12 కోట్లు కేటాయించింది. ఇందులో నుంచి జిల్లా కలెక్టర్ గౌతం ముందే రూ.6 కోట్లు విడుదల చేశారు. దీనితో 50 శాతం పనులకు బిల్లులు చెల్లించారు. రూ.2.13 కోట్ల బిల్లులు పెండింగ్ :

మిగిలిన వాటిలో, పనులు పూర్తి చేసిన వాటికి గాను రూ.2,13,96,506లకు సంభందించి ఏజెన్సీలు మూడు నెల క్రితమే బిల్లులు సబ్మిట్ చేశాయి. వీటిని విద్యా శాఖ జిల్లా కలెక్టర్ కు నివేధించినట్టు, కలెక్టర్ కూడా వీటికి అనుమతి ఇచ్చినట్టు అమ్మ ఆదర్శ కమిటీల సభ్యులు వెల్లడిస్తూ, ఈ బిల్లులు ప్రస్తుతం ప్రణాళిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. పూర్తి చేసిన పనులకు బిల్లు సబ్మిట్ చేసినా అమౌంట్ చెల్లించటంలో ప్రణాళిక శాఖ నిర్లక్ష్యం వహించటం పట్ల అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి.

**కుల గణన ఎన్యూమరేటర్ల వేతనం చెల్లింపులోనూ నిర్లక్ష్యమే :**

ఇదిలా ఉండగా, కుల గణన సర్వే చేసిన ఎన్యూమరేటర్లకు కూడా ఇప్పటి వరకు అమౌంట్ ఇవ్వలేదు. దీనితో, సోమవారం వారు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు చేరుకున్నారు. ఇందులో జవహర్ నగర్‌లో సర్వే నిర్వహించిన వారున్నారు. ఇక్కడ 230 మంది ఎన్యూమరేటర్లకు కొక్కొక్కరికి రూ.10 వేల చొప్పున చెల్లించాల్సి ఉన్నట్టు తెలిసింది. వారు సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. దీనితో అదనపు కలెక్టర్ వారిని సీ.పీ.ఓను కలువాలని సూచించారు. దీనితో వారు సీపీవో వద్దకు వెళ్ళారు. సీపీవో నిర్లక్ష్యం వల్లే ఎన్యూమరేటర్ల గౌరవ వేతనం అలస్యమైనదన్న విమర్శలు వినిపించాయి.

# పలు ఆరోగ్య కేంద్రాల తనిఖీ

- డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఉమా గౌరీ



జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఉమా గౌరీ

ఆంధ్రప్రభ ప్రతినిధి, మేడ్చల్ ఫిబ్రవరి 17 : మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సీ. ఉమా గౌరి సోమవారం జిల్లా వ్యాప్తంగా పలు ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మల్లాపూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి, రికార్డులు, హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే, బీబీ నగర్ ఏ.ఐ.ఐ.ఎం ఆసుపత్రి అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం, కాయకాల్ప జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల అంచనాల పరిశీలనలో భాగంగా, డీఎం అండ్ హెచ్‌వో మరికొన్ని ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ఇందులో బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, షాపూర్‌నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుత్బుల్లాపూర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంధ్రాలున్నాయి. ఈ సందర్శనలో డాక్టర్ ఉమా గౌరి హాజరు రిజిస్టర్లు, బయటి రోగుల ఓపీ ఆసుపత్రిలో చేరిన రోగుల రికార్డులు పరిశీలించడంతో పాటు జనని శిశు సురక్షా కార్యక్రమం, జనని సురక్ష యోజన, గర్భిణీ సంరక్షణ టీకాల నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే, ప్రతీ కేంద్రంలో పరిశుభ్రత ప్రమాణాలను స్వయంగా పరిశీలించి, ఆపరేషన్ థియేటర్లు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## చెరువులో గల్లంతైన ఇద్దరిలో
# ఒకరి మృతదేహం వెలికితీత



చెరువులో లభ్యమయిన సందీప్ సాగర్ మృతదేహం

శామీర్ పేట, ఫిబ్రవరి 17 (ఆంధ్రప్రభ) : చెరువులో గల్లంతైన ఇద్దరిలో ఒకరి మృతదేహం లభ్యం అయినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 16న పొన్నాల చిత్తరమ్మ గండి చెరువులో ఇద్దరు పాలసంతుల బాలు, సందీప్, సాగర్‌లు గల్లంతైన విషయం విధితమే కాగా వారి ఆచూకీ కోసం శామీర్‌పేట్ పోలీసులు, ఫైర్ సిబ్బంది గజ ఈతగాళ్ల సహాయంతో ఆచూకీ కోసం వేతకగా సోమవారం ఉదయం అందజ 7:15 గంటలకి సందీప్ సాగర్ మృతదేహం చెరువులో తెలగా, బయటకి తీసి శవ పంచనామా నిర్వహించినట్లు తెలిపారు. మృతదేహన్ని పోస్ట్ మార్టం కోసం గాంధీ ఆసుపత్రి పంపించి, అనంతరం మృతుని రక్త బంధువులకి మృతదేహన్ని అప్పగించారు. మరో యువకుడు పాలసంతుల బాలు మృతదేహం ఆచూకీ కోసం ఇంకా గాలిస్తున్నట్లు శామీర్ పేట పోలీసులు తెలిపారు.


**వాహనం అమ్మకం కొరకు**

ASHOK_LEY - ALDOSTGD
TS13UD2527 - DPH052419P
MB1AA22E7PRDP4144 - YOM - 2023

TATA - ULTRA_1412
TS15UE2522 - 33LNGD06CYX506739
MAT767252M7C05728 -YOM - 2023

**మెసర్స్ కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ తో హైపోథికేషన్ క్రింద**
ఉన్న వాటిని "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే కండిషన్ మరియు అన్ని ఛార్జీలు సహా ఆర్‌టిఏ సంబంధిత వాటిని కొనుగోలుదారు చెల్లించవలసి ఉంటుంది పద్ధతిన" విక్రయించడం జరుగును. ఆసక్తిగల పార్టీలు దిగువ చిరునామా వద్ద 3 రోజులలోపు వారి కొటేషన్లు ఇవ్వవచ్చును.

**కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**
జువెల్ పావని టవర్స్, 3వ అంతస్తు, 6-3-1109/1, సోమాజిగూడ, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్-500082
సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ వెంకట సంజీవ్ కొప్పుల
మొబైల్ నెం: 98485 84523
ఇ-మెయిల్ : venkata.koppula@kotak.com



మహారాజశ్రీ గౌరవ ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి కోర్టు నందు
ఐ.ఏ నెం 1/2024
ఇన్
ఎం.ఏ.టి.ఓ.పి నెం 264/2024

బిట్వీన్
బచ్చుల అశోక్ కుమార్ మరియు ఇతరలు
క్లెయిమ్ పిటిషనర్లు
మరియు
అమరోజ్ శ్రీకాంత్ మరియు ఇతరులు
... ప్రతివాదులు

టుజి
ప్రతివాది నెం 2
కరింగు వెంకటేశ్వర్లు, s/o. యాదయ్య, వయస్సు: మేజర్, Occ: లారీ యజమాని, R/o. ఫ్లాట్ నెం.63 S/P. లెక్చరర్స్ కాలనీ, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ

నోటీసు
పైన తెలిపిన క్లెయిమ్ పిటిషనర్లు ఎం. ఏ. టి. ఓ. పినెం 264/2024 ని గౌరవ ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారి కోర్టు నందు ప్రతివాదులు అయిన మీ పైన ఎం. ఏ. టి. ఓ. పి ని ధాఖలు చేసియున్నారు. అట్టి ఎం. ఏ. టి. ఓ. పి లో మీ హాజరు కొరకు ది 25-02- 2025 న వాయిదా ఉన్నది.కావున ఆ రోజు ఉదయం గం 10-30 నిం// లకు మీరు స్వయంగా గాని , న్యాయవాది ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు, అభ్యంతరాలు తెలియజేయగలరు. లేనిచో సదరు కేసును మీ పరోక్ష మందు తీర్మానించబడును.
//కోర్టు వారి ఉత్తర్వులతో //
**మల్లెంపాటి అప్పారావు**
న్యాయవాది,ఖమ్మం. సెల్ 98486 76547


# సేవాలాల్ మహారాజ్ సూచనలు ఆచరణీయం



సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదిన ఉత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రప్రభ) : సంత్ సేవాలాల్ మహారాజ్ ఇచ్చిన బోధనలు, ఆచరణలను పాటిస్తూ సమాజ సేవకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ సమాజంలో సంచార జాతులుగా ఉండే బంజారాలను చైతన్యపరచడంలో కీలక పాత్ర పోషించారన్నారు. సంత్ సేవాలాల్ జంతు బలి నిషేధాన్ని ప్రచారం చేసిన గొప్ప అహింసావాది అని కలెక్టర్ తెలిపారు. గోవు యొక్క ప్రాధాన్యతను గుర్తించి వాటిని కాపాడే దిశగా కృషి చేసిన మహానీయుడని కలెక్టర్ కొనియాడారు. అనంతపూర్ జిల్లా, గుత్తి మండలంలో జన్మించిన సేవాలాల్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో పర్యటించి బంజారాల ఎదుగుదలకు ఎంతగానో కృషిచేసి బంజారాల ఆరాధ్య దైవంగా కీర్తించబడుతున్నారని కలెక్టర్ అన్నారు. కుల, మతాలకు అతీతంగా పని చేసిన వ్యక్తిగా అదేవిధంగా మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా జంతుబలి నిషేధం కోసం కృషి చేసిన అహింసవాది అని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా హిందూ ధర్మాన్ని కాపాడుకనే దిశగా అడుగులు వేసిన మహోన్నత వ్యక్తి సంత్ సేవాలాల్ అని పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డీఎండబ్ల్యూ వో కమలాకర్ రెడ్డి, డీర్డీవో శ్రీనివాస్, లీడ్ బ్యాక్ మేనేజర్ యాదగిరితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో విజయం సాధించిన స్వామి గౌడ్‌ను సత్కరిస్తున్న టీఎన్జీవో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాష్ ...

మేడ్చల్ ఆంధ్రప్రభ ప్రతినిధి...


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27 ఫిబ్రవరి, 2025న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| క్ర. సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1. | జూబ్లీహిల్స్ | 103942513370 | కప్పల కె.మోహన్‌రావు | తండ్రి కప్పల మోహనరావు | 4-12-349, గంగారం వికారాబాద్, వికారాబాద్, తెలంగాణ 501101 | 16/10/2024 | 199682.10 |
| 2. | జూబ్లీహిల్స్ | 103942513406 | కె.వెంకటరావు | తండ్రి కె. రాఘవులు | 22-280/4, బిజెఆర్ నగర్, ఆంజనేయులు గుడి, శామీర్‌పేట, బాలాజీనగర్, రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్ -500087 | 18/10/2024 | 98906.51 |

**వేలం తేది : 27 ఫిబ్రవరి 2025న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్